అభివృద్ధి ప్రదాతలు..

- ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు తోడ్పాటు
- గతంలో 1.20ఎకరాలు, ప్రస్తుతం 15గుంటల భూమి దానం



ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి (ఫైల్)

పెద్దవంగర: ఈ రోజుల్లో ప్రతి గజం భూమికి బంగారం ధర పలుకుతోంది. ఇలాంటి సమయంలో కొందరు గొప్ప మనసున్న వ్యక్తులు తమ విలువైన భూమిని ప్రజల శ్రేయస్సు కోసం ఉచితంగా దానం చేసి నిజమైన నిస్వార్థ సేవలకు ప్రతీకగా నిలుస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం పెద్దవంగర మండలం ఏర్పడింది. అయితే సుమారు తొమ్మిదేళ్లు గడిచినా ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక పోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో అరకొర వసతులతో నెట్టుకొస్తున్నారు. దీనిని గుర్తించిన గత ప్రభుత్వం తహసీల్దార్ కార్యాలయం నిర్మాణానికి రూ.2కోట్ల నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వ భూమి అందుబాటులో లేక పోవడంతో ఈ ప్రాంత ప్రముఖులు స్వచ్ఛందగా ముందుకు వచ్చారు. బొమ్మకల్లు గ్రామానికి చెందిన జాటోతు నెహ్రు నాయక్, కేతిరెడ్డి సోమనర్సింహరెడ్డి, గంట్లకుంట గ్రామానికి చెందిన పాలకుర్తి యాదగిరి రావు వంటి పెద్దలు ప్రజల కోసం తమ విలువైన భూమిని దానం చేయడానికి నిర్ణయించుకున్నారు. వారితో పాటు అన్నబత్తుల ప్రభాకర్ రావు, చెరకు మహేశ్వర్ రెడ్డి, అన్నబత్తుల నాగేశ్వర్ రావు, ముప్పాల సురేష్ బాబు, పసులేటి వెంకట రామయ్య, అన్నబత్తుల రమేష్ బాబు కూడా కలసి ఇచ్చారు.

2023 అక్టోబర్‌లో వీరంతా కలసి పెద్దవంగర–గంట్లకుంట రోడ్డుకి ఆనుకొని ఉన్న తమ 1.20 గుంటల భూమిని కార్యాలయాల నిర్మాణానికి అప్పగించారు. ఈ భూమి ప్రస్తుత మార్కెట్ విలువ రూ.1.50 కోట్లు. ఇటీవల ఇదే దాతలు తమ దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణానికి రూ.50 లక్షలు విలువ చేసే మరో 15గుంటల భూమిని విరాళంగా ఇచ్చారు. ఈ స్థలంలో పాలకుర్తి ఎమ్మెల్యే ఇటీవల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన చేశారు. వారి త్యాగం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రి నిర్మించి ప్రజలకు అవసరమైన సేవలు అందించడం సాధ్యమవుతోంది.

అభివృద్ధికి తోడ్పాటు



ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి భూమిని ఇవ్వడం ఎంతో గర్వంగా ఉంది. మండల అభివృద్ధికి మా వంతు సాయం అందించాం. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం. మండల అభివృద్ధి ముఖ్యమని విశ్వసించి భూమిని దానం చేశాం. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యాలనికు తోడ్పాటునివ్వాలి.

– జాటోతు నెహ్రునాయక్, భూదాత, బొమ్మకల్లు

భవిష్యత్ తరాల కోసం నిర్ణయం



ప్రస్తుతం ప్రభుత్వ భవనాలకు స్థలాల కొరత కారణంగా ప్రజలు అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు స్థిర భవనాల్లో ఉంటే ప్రజలకు ఏలాంటి అసౌకర్యం ఉండదు. అందుకు మేము రెండు ఎరకాల భూమిని ప్రభుత్వానికి వితరణ ఇవ్వాలని నిర్ణయించుకున్నాం.

– పాలకుర్తి యాదగిరిరావు, భూదాత

క్లుప్తంగా

టీజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రవీందర్



గూడూరు: మండలంలోని చిన్న ఎల్లాపురం శివారు లక్ష్మణ్‌తండాకు చెందిన మాలోతు రవీందర్‌నాయక్ టీజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపాడు.

ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్‌గా ప్రభాకర్

గూడూరు: గూడూరు మండలంలోని అప్పరాజ్‌పల్లి గ్రామానికి చెందిన గుండెపాక ప్రభాకర్‌ను టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ జాయింట్ కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం ఆయనకు నియామక పత్రం అందించారు.

అర్హులకు ఇవ్వాలి

గార్ల: ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతీ ఒక్కరికి కొత్త రేషన్‌కార్డు ఇవ్వాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మనోహర్, వీరభద్రం, గౌని భద్రయ్య పాల్గొన్నారు.

తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కుమారులు



కురవి: సీరోలు మండల కేంద్రంలో తల్లి విగ్రహాన్ని కుమారులు ఆదివారం ఆవిష్కరించారు. సీరోలు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ వెంకటరెడ్డి సతీమణి వెంకటమ్మ స్మృతివనంలో ఆమె కుమారులు విష్ణువర్ధన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, కుమార్తె రాజశ్రీ వారి తల్లి విగ్రహాన్ని తయారు చేయించి వైభవంగా ఆవిష్కరించారు.

గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం

మహబూబాబాద్ అర్బన్: గ్రామ సౌభాగ్యం గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాల డోర్ స్టిక్కర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెన్నమల్ల అజయ్, మండల అధ్యక్షుడు ఉప్పనూతల రమేష్, భూక్య కిషన్‌నాయక్, నాయకులు పద్మ, సందీప్, హుస్సేన్, రవియాదవ్, రవినాయక్, శంకర్ పాల్గొన్నారు.

రజతోత్సవ వేడుకలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎస్టీఎఫ్ఐ రజతోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం సంఘం జిల్లా నాయకుడు కందుల ప్రేమ్ కుమార్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, ప్రవీణ్ కుమార్, ప్రేమ్ కుమార్, రామ్మూర్తి, పద్మ పాల్గొన్నారు.

కోళ్ల మృత్యువాత

కేసముద్రం: మండలంలోని తావుర్యాతండా జీపీలో మూడావత్ హక్యాకు చెందిన కోళ్లఫాంలో పదుల సంఖ్యలో బాయిలర్ కోళ్లు ఆదివారం మృతి చెందాయి. మధ్యాహ్న సమయంలో రెండు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో, ఫ్యాన్‌లు పనిచేయక ఉక్కపోతకు గురై సుమారు 50కోళ్లకు పైగా మృతి చెందినట్లు బాధితుడు ఆరోపించారు. కాగా విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సమీపంలోని మహముద్ పట్నం టౌన్ ఫీడర్‌పై చెట్టు విరిగి పడిందని, దీంతో మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు ఏఈ రాజు తెలిపారు.

గోవింద క్షేత్రంలో చోరీ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ముడుపుగల్ గ్రామంలో గల శ్రీవెంకటేశ్వర స్వామివారి దేవాలయం (గోవింద క్షేత్రం)లో చోరీ జరిగింది. రోజు మాదిరిగానే ఆలయ అర్చకులు విష్ణువర్ధన్ ఆదివారం ఉదయం గోవింద క్షేత్ర తలుపు తాళాలు తీసేందుకు రాగా తాళాలు పగులగొట్టి కనిపించాయి. వెంటనే ఆలయ నిర్వాహకులు యాస వెంకటరెడ్డికి సమాచారం ఇవ్వగా ఆయన పోలీసులకు తెలియజేశారు. రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై దీపిక, ఫింగర్ ప్రింట్ బృందం ఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. శనివారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోకి చొరబడి కరెంట్ బంద్ చేసి దేవతామూర్తుల మెడలో ఉన్న సుమారు మూడు లక్షల రూపాయల విలువ గల రెండున్నర తులాల మంగళసూత్రాలు, అర్చకుడికి చెందిన ఒక లక్ష నగదు అపహరించుకుని పోయారు.

అమరుల స్ఫూర్తితో ఉద్యమిస్తాం..



విగ్రహం వద్ద యాత్రను ప్రారంభిస్తున్న సంఘం నాయకులు

మరిపెడ రూరల్: అమరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం ఐక్యతగా ఉద్యమిస్తామని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యామగాని వెంకన్న అన్నారు. ఆదివారం మండలంలోని గుండెపుడి గ్రామంలో సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహం వద్ద కల్లు గీత కార్మికుల సామాజిక చైతన్య యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేని క్రమంలో ఐక్యంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు యాకయ్య, రవి, శ్రీనివాస్, వెంకన్న, మధుసూదన్, రాజశేఖర్, రమేష్, అశోక్, ప్రవీణ్, రంగనాథ్, ఉప్పలయ్య, నరేష్, పాపారావు పాల్గొన్నారు.

హామీలను తక్షణమే నెరవేర్చాలి



మాట్లాడుతున్న సుబ్బారావు

తొర్రూరు/దంతాలపల్లి: దివ్యాంగులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని ఎంఎస్పీ జాతీయ నాయకుడు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు పేర్కొన్నారు. డివిజన్ కేంద్రంలో వీహెచ్‌పీఎస్, ఎంఆర్‌పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లా అధికార ప్రతినిధి భూక్య వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సుబ్బారావు మాట్లాడుతూ.. ఈనెల 31న హైదరాబాద్‌లో జరిగే పెన్షన్‌దారుల మహాగర్జనను విజయవంతం చేయాలన్నారు. అనంతరం వీహెచ్‌పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెన్ను వెంకన్న, ఉపాధ్యక్షుడిగా జెల్ల ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా రంగు యాకన్న, సహాయ కార్యదర్శిగా విష్ణువర్ధన్, ఒంటరి మహిళ మండల కన్వీనర్‌గా భూక్య సుజాత ఎన్నికయ్యారు.

స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలి



మాట్లాడుతున్న సత్యనారాయణ

మహబూబాబాద్ అర్బన్: కుట్ర రాజకీయాలు ఆపి బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో చట్టబద్ధ రిజర్వేషన్లు 42శాతం కల్పించాలని మన ఆలోచన సమితి (మాస్) సంఘం జిల్లా నాయకులు డోలి సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ సెంటర్‌లో ఆదివారం సంఘం జెండాను డోలి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరతరాల నుంచి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బీసీ కులాలు అణచివేతకు గురవుతున్నాయన్నారు. 42శాతం రిజర్వేషన్లు బీసీలకు స్థానిక సంస్థల్లో కల్పించడమే కాకుండా జనాభా దమాషా పద్ధతిలో విద్యా, ఉద్యోగ రంగాల్లోనూ రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. కార్యక్రమంలో సమితి నాయకులు తెల్లబోయిన వెంకన్న, నవోదయ వెంకన్న, కృష్ణప్రసాద్, సూర్య ప్రకాష్, రాజన్న, రమేష్, గోవర్ధన్, సాయి, సుధాకర్, రవి, వెంకన్నయాదవ్ పాల్గొన్నారు.

ఊరూరా ముత్యాలమ్మ బోనాలు



గార్ల: బుద్దారం గ్రామంలో బోనాలతో వెళ్తున్న మహిళలు, యువతులు



దోర్నకల్‌లో బోనాల సందడి..

మహబూబాబాద్ రూరల్: శ్రావణ మాస పూజా వేడుకల్లో భాగంగా పట్టణంలోని కొత్త, పాత బజారులోని ముత్యాలమ్మ తల్లి దేవాలయాల్లో భక్తులు అమ్మవార్లకు ఆదివారం బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

గార్ల: మండలంలోని బుద్దారం గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి బోనాలతో మొక్కులు చెల్లించారు.

డోర్నకల్: డోర్నకల్‌తోపాటు పలు గ్రామాల్లో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ముత్యాలమ్మతల్లికి బోనాలు చెల్లించుకున్నారు. నృత్యాలు చేస్తూ గాంధీసెంటర్, బైపాస్ రోడ్డులోని ముత్యాలమ్మతల్లి ఆలయాల్లో బోనాలు చెల్లించుకున్నారు.

మట్టిపెల్లలు మీద పడి వ్యక్తి మృతి

బయ్యారం: మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో ఆదివారం ఆలయం గోడ తొలగించే క్రమంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మునగాల జంపన్న (46) స్థానిక ఆంజనేయస్వామి ఆలయం వద్ద గోడను తొలగించేపనికి వెళ్లాడు. గోడను మిషన్ ద్వారా తొలగిస్తున్న క్రమంలో అతడిపై గోడపెల్లలు పడటంతో తీవ్రంగా గాయపడి స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం మహబూబాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ మేరకు బయ్యారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలు..

నెల్లికుదురు: చికిత్సపొందుతూ ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని మునిగలవీడు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 27న తన కొడుకు శ్రీరాం మార్కండేయ ఆటోలో శ్రీరాం నర్సయ్య, భారతమ్మ కలిసి వెళ్తుండగా ఆటో బావిలోకి దూసుకెళ్లి బోల్తాకొట్టిన సంఘటన తెలిసిందే. నర్సయ్య అక్కకక్కడే మృతి చెందగా భారతమ్మ తీవ్రంగా గాయపడింది. దీంతో భారతమ్మను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

అన్నిరంగాల్లో రాణించాలి

మహబూబాబాద్ అర్బన్: గౌడ కులస్తులందరూ అన్నిరంగాల్లో రాణించాలి జిల్లా గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వికాస్ డిగ్రీ కళాశాలలో ఆదివారం గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ సంస్థ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ముందుగా సర్దార్ పాపన్న చిత్రపటానికి గోపా సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ శ్రీనివాస్, కమిటీ అధ్యక్షుడు జెర్రిపోతుల వెంకన్న, ఉపాధ్యక్షుడు పెద్ది వెంకన్న, జిల్లా నాయకులు గునిగంటి కమలాకర్, చిర్రా యాకాంతం, ముంజాల రాజేందర్, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, తొర్రూరు గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేశ్, నాయకులు గండి వీరేందర్, అశోక్, శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం



తొర్రూరు: కేక్ కట్ చేస్తున్న సీఐ గణేష్



మహబూబాబాద్ రూరల్: జైలర్ శ్రీనివాస రావుకు ఫ్రెండ్ షిప్ బాండ్ కడుతున్న శంతన్

స్నేహితుల దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నపెద్దా వ్యత్యాసం లేకుండా ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. ఫ్రెండ్ షిప్ బాండ్ కట్టుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



బయ్యారం: కేక్ కట్ చేస్తున్న బాల్యస్నేహితులు

భూ సమస్య పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అహ్మద్‌ఖాన్

నెహ్రూసెంటర్: పట్టణ పరిధిలో గల తమకు ఉన్న భూమి సమస్యను అధికారులు పరిష్కరించాలని బాధితుడు అహ్మద్‌ఖాన్, ఇస్లాహె మాషిర ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ అన్నారు. జిల్లా కేంద్రంలో ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ భూమిని కొంత మంది ఆక్రమించుకుని ప్లాట్లుగా చేసి విక్రయించారన్నారు. భూమి వద్దకు వెళ్లిన తమను బెదిరింపుల పాలు చేస్తున్నారని ఆరోపించారు. భూమి కోసం పోరాటాలు చేస్తున్నామని, సర్వేలు చేయించామని అన్ని విధాలుగా మాకు అనుకూలంగా ఉన్నప్పటికీ భూమిని పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 12న తహసీల్దార్ కార్యాలయం ఎదుట కుటుంబ సభ్యులతో ధర్నా చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో మస్జిద్ అధ్యక్షుడు మహ్మద్ అలీఖాన్, ఇస్మాయిల్, సయ్యద్ సాధిక్, నిజాం, మక్బూల్, యాకుబ్‌పాష, మహ్మద్ అలీఖాన్, అలీమ్, ఇంతియాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



మహబూబాబాద్ అర్బన్: ఆర్థికసాయం చేస్తున్న అసోసియేషన్ బాధ్యులు

మహబూబాబాద్ అర్బన్: ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన ఉషోదయ వాకర్ సభ్యుడు తెలబోయిన లక్ష్మయ్య కుటుంబానికి ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.75వేల ఆర్థికసాయాన్ని ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆకుల శంభయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి, కళ్లెం వెంకట్‌రెడ్డి, సామ గోవర్ధన్, కామ సంజీవరావు, సుంకర పరంధామయ్య పాల్గొన్నారు.

రూ.25వేల ఆర్థికసాయం

నెల్లికుదురు: ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన పోలోజు వ్యాకరాణచారి కుటుంబానికి తనతో కలిసి 1980–81లో ఇనుగుర్తి హైస్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.25వేలు ఆర్థికసాయం ఆదివారం అందించారు. కార్యక్రమంలో వద్దిరాజు దేవేందర్, పరిపాటి మహేబూబ్‌రెడ్డి, చిర్రగోని చంద్రమోహన్, కందునూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బ్యాటరీ ట్రై సైకిల్ అందజేత

మహబూబాబాద్ రూరల్: మండలంలోని దర్గా తండా జీపీ పరిధిలో గల టేకుల తండా గ్రామానికి చెందిన లావుడియా రమేశ్ అంగవైకల్యంతో బాధపడుతుండగా ఆదివారం హైదరాబాద్‌కు చెందిన బీసీఐ సంస్థ ఆధ్వర్యంలో బ్యాటరీ ట్రై సైకిల్‌ను బహూకరించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు బిషప్ డాక్టర్ లాజరస్ భూక్య లాల్ సింగ్ రెవరెండ్ మంగీలాల్, రెవరెండ్ లాలునాయక్ పాల్గొన్నారు.

శంకుస్థాపన

తొర్రూరు రూరల్: మండలంలోని తమ స్వగ్రామమైన చెర్లపాలెంలో నూతనంగా నిర్మించనున్న ఇంటి నిర్మాణానికి పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినిరెడ్డి, రాజ రామ్మోహన్‌రెడ్డి దంపతులు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, డాక్టర్ రాజేందర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం శంకుస్థాపన చేశారు.

అన్నిరంగాల్లో రాణించాలి

తొర్రూరు రూరల్: గొల్ల, కురుమలు విద్యా, వైద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రాణించాలని గొర్రె,మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. ఆదివారం మండలంలోని వెలికట్ట గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో కొమ్మనబోయిన యాకయ్య, పోసాని సంతోష్, ఎద్దు మల్లేష్ పాల్గొన్నారు.

ఆలయం చోరీకి యత్నం

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధి అమీనాపురంలోని శ్రీభూనీలా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి తాళం పగులగొట్టి చోరీకి యత్నించాడు. ఆదివారం సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కాగా సీసీ ఫుటేజ్‌లో నమోదు అయిన దృశ్యాలను పరిశీలించి, దర్యాప్తు జరుపుతున్నట్లు ట్రెయినీ ఎస్సై నరేష్ తెలిపారు.

సరుకుల పంపిణీ

గంగారం: మండలంలోని చింతగూడెం, కాటినాగారం, బావురుగొండ గ్రామాలల్లోని 450 కుటుంబాలకు రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సేవా సంస్థ వారు యూనిలీవర్ సంస డొనెట్ చేసిన నిత్యావసరాలను ఎస్సై రవికుమార్ పంపిణీ చేశారు. అదేవిధంగా అంగన్‌వాడీ పిల్లలకు ఆట వస్తువులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శానిటరీ కిట్, ఆటవస్తువులను అందించారు. కార్యక్రమంలో కిరణ్, రమేష్, నవీన్, జయచంద్ర, చంద్రశేఖర్, మమత, సిబ్బంది పాల్గొన్నారు.

చలో కలెక్టర్‌ను జయప్రదం చేయాలి

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలో గల విలువైన ఓసీ క్లబ్ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ నేడు జరగనున్న ఛలో కలెక్టర్ జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ పిలుపునిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ జయప్రదంకై పట్టణంలో ఆదివారం ద్విచక్రవాహనాల ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శులు రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, నాయకులు శ్రావణ్, ఆబోతు అశోక్, ప్రవీణ్, మంద శంకర్, దాసు, మల్లయ్య, శ్రీనివాస్, వెంకటేశ్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

తొర్రూరు రూరల్: మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఆదివారం రాత్రి రైతు మేరుగు సతీష్‌కు చెందిన పాడిగేదె గడ్డి మేస్తుండగా ట్రాన్స్‌పార్మర్ వైర్‌కు తాకడంతో షాక్‌కు గురై పాడిగేదె అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.70వేల విలువ చేసే పాడిగేదె మృతి చెందడంతో నష్టపరిహారం ఇవ్వాలని బాధిత రైతు కోరుతున్నాడు.

కనీస వేతన జీఓను సవరించాలి

కురవి: పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన జీఓను సవరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణ, కృష్ణయ్య, చంద్రమ్మ, ఉప్పమ్మ, రాజమ్మ, సుభద్ర, లచ్చమ్మ, ఉమ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

డోర్నకల్: స్థానిక చర్చి కాంపౌండ్ గ్రౌండ్‌లో ఫ్రెండ్‌షిప్ డే ను పురస్కరించుకుని ఆదివారంక్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలను సీఐ బి.రాజేష్ ప్రారంభించారు.

సన్మానం

కురవి: మండలంలోని తిర్మలాపురం గ్రామానికి చెందిన బొల్లోజు భరత్‌ఉపేంద్రాచార్యులకు ఆదివారం మానుకోటలో జరిగిన తెలుగు భాష సాహిత్య కవి సమ్మేళనంలో భారత్ సేవ్ టెంపుల్స్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ గజల్ శ్రీనివాస్ చేతులమీదుగా సన్మానం పొందారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

కురవి: మండలంలోని నేరడ గ్రామంలో జక్కుల వెంకన్న అనే వ్యక్తి మద్యానికి బానిసయ్యాడు. దీంతో భార్య సుజాత మద్యం తాగొద్దని వారించింది. దీంతో వెంటనే వెంకన్న(54) ఇంట్లో ఉన్న గడ్డి మందును శనివారం తాగాడు. మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించాడు. చికిత్సపొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై వెంకన్న తెలిపారు.

నల్లబెల్లం పట్టివేత

డోర్నకల్: ముల్కలపల్లి, తొడేళ్లగూడెం మార్గంలో అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటికను డోర్నకల్ పోలీసులు పట్టుకున్నారు. డోర్నకల్ ఎస్సై వంశీధర్ ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం ఎస్సై ఖాదర్‌పాషాతో పాటు తమ సిబ్బంది శనివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తొడేళ్లగూడెం సమీపంలో బొలేరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 30క్వింటాళ్ల నల్లబెల్లం, 5క్వింటాళ్ల పటికను పట్టుకుని బొలేరో వాహనంతో సహా బెల్లాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. తమిళనాడుకు చెందిన ఎస్‌కె రాజా, మహబూబాబాద్‌కు చెందిన భూక్యా సురేష్, తేజావత్ ఉదయ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పెరిగిన ట్రాక్టర్ డ్రైవర్ల వేతనాలు

బయ్యారం: మండల కేంద్రంలో పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ల వేతనాలు నెలకు రూ.1500 అదనంగా పెంచుతూ ఒప్పందం కుదిరినట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. ఆదివారం బయ్యారంలోని కమ్మ ఫంక్షన్ హాల్‌లో యాజమాన్య, యూనియన్ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు ఫలించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, మధు, మాధవరావు, రవి, నాగభూషణం, శివరాం పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

నెహ్రూసెంటర్: పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పేద మహిళలకు చీరలను హెచ్ఎఫ్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో గిరిప్రసాద్‌నగర్‌లో ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ జీవి ఇశ్రాయేల్, వైస్ చైర్మన్ సునీత పాల్గొన్నారు.

మరమ్మతులకు ఆర్థికసాయం చేస్తా..

గార్ల: మండలంలోని గుంపెళ్లగూడెం సమీపంలో గల కట్టు కాల్వ మరమ్మతు ఖర్చులకు రూ.25వేలు ఇస్తానని మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్‌లాల్ ప్రకటించారు. ఈమేరకు ఆదివారం ఆయన రైతులతో కలిసి కాల్వలను సందర్శించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దేవేందర్

నెల్లికుదురు: ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం, మీఠ్యతండా సీసీ రోడ్లకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తన నిధుల నుంచి రూ.30లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆయన సోదరుడు వద్దిరాజు దేవేందర్, సొసైటీ చైర్మన్ ధీకొండ వెంకన్న అన్నారు. ఆదివారం ఇనుగుర్తి మండలం మీఠ్యతండాలో రూ.10లక్షలతో సీసీ రోడ్ల పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ గుగులోతు నరేష్, భూక్య రాములు, మాజి డైరెక్టర్ గుగులోతు రవి, నాయకులు భూక్య రవి, రమేష్, వెంకన్న, శ్రీను, రాజేందర్, ప్రభాకర్, శ్రీను పాల్గొన్నారు.

పూర్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ ఉద్యోగులు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పూర్వ ఉద్యోగుల అధ్యాపకులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ నర్సింహం, కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, రామ్‌కిషోర్, రంగారెడ్డి, లక్ష్మణ్‌రావు, మంగపతిరావు, లక్ష్మినర్సయ్య, శాంత సుగుణ, ప్రేమలత, కరుణ, చీరంజీవి, వెంకటరెడ్డి, నారాయణ, నాగేందర్ పాల్గొన్నారు.